# ః " సుందరకాండ పఠనం " – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 08.04.2021 ః

**01.** పల్లవి : భక్తి కొలఁది వాఁడే పరమాత్ముఁడు ।
భుక్తి ముక్తిఁ దానే ఇచ్చు భువి పరమాత్ముఁడు ॥ ॥ భక్తి ॥

**02.** చరణం : పట్టిన వారిచే బిడ్డ పరమాత్ముఁడు ।
బట్ట బయటి ధనము పరమాత్ముఁడు ।
పట్ట పగటి వెలుఁగు పరమాత్ముఁడు ।
యెట్ట నెదుటనే వున్నాఁడిదె పరమాత్ముఁడు ॥ ॥ భక్తి ॥

**03.** చరణం : పచ్చి పాలలోని వెన్న పరమాత్ముఁడు ।
బచ్చనవాసిన రూపు పరమాత్ముఁడు ।
బచ్చు చేతి వొరగల్లు పరమాత్ముఁడు ।
ఇచ్చ కొలఁది వాడువో ~~ఈ~~ పరమాత్ముఁడు ॥ ॥ భక్తి ॥

**04.** చరణం : పలుకులలోని తేట పరమాత్ముఁడు ।
ఫలియించు నిందరికిఁ పరమాత్ముఁడు ।
బలిమి శ్రీ వేంకటాద్రి పరమాత్ముఁడు ।
యెలమి జీవుల ప్రాణ మీ పరమాత్ముఁడు ॥ ॥ భక్తి ॥

\- - -